ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక




## నేను గెలిస్తే వారందరూ జైలుకే
ట్రంప్ హెచ్చరిక
2లో..

సంపుటి: 2 | సంచిక: 150 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 9 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## ఎవరుపడితే వారు
# జర్నలిస్ట్ అవతారం



ఏదిపడితే అది యూట్యూబుల్లో ప్రచారం
అసలు జర్నలిస్టులో ఎవరు మీరే తేల్చండి
పార్టీ బాకా పత్రికల జర్నలిస్టుల గురించి ఆలోచించాలి
జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత
రవీంద్ర భారతి కార్యక్రమంలో పెత్త ఎత్తున జర్నలిస్టుల హాజరు

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): ఎవరుపడితే వారు జర్నలిస్టులుగా అవతారమెత్తి, జర్నలిస్ట్ వృత్తికే కళంకంగా మారారని, అంటి వారిని దూరం పెట్టాల్సిన బాధ్యత అసలు జర్నలిస్టులపైన ఉందని సిఎం రేవంతం రెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు, వారి ప్రయోజనాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఎవరు జర్నలిస్టులో తెలియని పరిస్థితి ఇప్పుడు దాపురించిందని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన అధికారిక పత్రాలను ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అధికారికంగా పట్టా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొంతమంది జర్నలిస్టలు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్టలు హద్దులు దాటి వ్యవహరించకూడదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చీప్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పోగొడుతున్నారు. వ్యక్తి నచ్చక పోవచ్చు వ్యవస్థలో గౌరవప్రదమైన పదవికి విలువ ఇవ్వాలి. ఎదుటి వారు విలువలు దాటితే మేము దాటుతాం. అక్రిడిటేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి. జర్నలిస్టలకు పార్లమెంటరీ పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇక్కడ ఉన్న వారు ఎలా ఉన్నారో ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాల్లో చిట్‌చాట్‌లను సైతం ఇంకొకలాగా రాస్తున్నారు. గతంలో గాంధీ భవన్‌లో సన్నిహితంగా మాట్లాడిన మాటలను రికార్డు చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకోసమే జర్నలిస్టల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది. ఆరోగ్య శ్రీ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి అపోహలు అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం
..మిగతా 2లో



## నివాసం ఉంటున్న
# గృహాలను కూల్చం
### హైడ్రా కీలక నిర్ణయం
### నిర్మాణ దశలో ఉన్న కట్టడాలనే కూల్చేస్తామంటూ క్లారిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ హైడ్రా హడలెత్తిస్తోంది. చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను పరిరక్షించటంలో భాగంగా ఏర్పాటు చేసిన హైడ్రా.. అక్రమంగా నిర్మించిన కట్టడాలపైకి బుల్డోజర్లు ప్రయోగిస్తూ.. అక్రమార్కులకు నిద్ర లేకుండా చేస్తోంది. సామాన్యులు, బడావ్యక్తులు అని తేడా లేకుండా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తోంది. ఈ క్రమంలోనే.. ఎఫ్టీఎల్ , బఫర్ జోన్ అని తెలియక.. స్థలాలు కొనుక్కుని ఇండ్లు కట్టుకుని నివాసముంటున్న సామాన్యుల్లో భయం నెలకొనగా.. వారి నుంచి హైడ్రాకు పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే హైడ్రా సంచలన నిర్ణయం తీసుకుంది. హైడ్రా కూల్చివేతలపై తీవ్ర వ్యతిరేఖత వస్తున్న నేపథ్యంలో.. పలు అంశాలపై కమిషనర్ ఏవీ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇప్పటికే నిర్మించి.. అందులో నివాసముంటున్న ఇండ్లను ఎట్టిపరిస్థితుల్లో కూల్చబోమని.. రంగనాథ్ స్పష్టం చేశారు. కేవలం ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మిస్తున్న కొత్త కట్టాడాలను మాత్రమే కూల్చివేయనున్నట్టు స్పష్టం చేశారు. మాదాపూర్ సున్నం చెరువు, దుండిగల్‌లోని మల్లంపేట్ చెరువులో ఈరోజు కూల్చివేసిన కట్టడాలన్ని.. నిర్మాణ దశలోనే ఉన్నాయని.. అవన్నీ ఎలాంటి అనుమతులు లేకుండా కడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇక.. అమీన్‌పూర్‌లో కూల్చివేసిన నిర్మాణాలు కూడా.. అక్రమణకు గురైనవేనని రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డికి సంబంధించిన నిర్మాణాలు కూడా అక్రమంగా నిర్మించినవేనని స్పష్టం చేశారు. సున్నం చెరువులో ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించిన వాణిజ్యపరమైన షెడ్లను కూల్చేశామని తెలిపారు. అలాగని.. జనాలు నివాసముంటున్న ఇండ్లను కూల్చివేయమని మరోసారి క్లారిటీ ఇచ్చారు. మల్లంపేట చెరువు, దుండిగల్‌లో కూల్చిన 7 విల్లాలు కూడా ఇప్పటికీ నిర్మాణంలోనే ఉన్నాయని.. అందులో ఏ కుటుంబాలు నివాసముండట్లేదని రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. అవన్నీ కూడా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించినవేనని తెలిపారు. సున్నం చెరువులోని నిర్మాణాలు గతంలో కూడా కూల్చివేయబడ్డాయని.. కానీ వాటిని మళ్లీ నిర్మిస్తున్నారని చెప్పుకొచ్చారు. నివాసముంటున్న ఏ ఇంటిని కూల్చబోమని హైదరాబాద్ ప్రజలందరికీ హామీ ఇస్తున్నామని రంగనాథ్ స్పష్టం
..మిగతా 2లో

# హైడ్రా కేవలం పబ్లిసిటీ స్టంట్

త్వరలోనే హైడ్రా గుట్టు రట్టు చేస్తాం
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన హైడ్రా.. మరోసారి దూకుడు పెంచింది. మధ్యలో భారీ వర్షాల కారణంగా కాస్త సైలెంట్ అయిన హైడ్రా.. వానలు తగ్గుముఖం పట్టటంతో టాప్ గేర్ వేసినట్టు కనిపిస్తోంది. ఏక కాలంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న అక్రమ కట్టడాలపైకి బుల్డోజర్లు పంపించి.. నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తోంది. మరోవైపు.. హైడ్రా కూల్చివేతలపై రాజకీయ నేతల నుంచి విమర్శలు కూడా అదే స్థాయిలో
..మిగతా 2లో





## పీఓకే ప్రజలు భారత్‌లో చేరాలి
### పాకిస్తాన్‌లా కాకుండా సొంత వారిలా చూస్తాం: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లోని ప్రజలు భారత్‌లో చేరాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అభ్యర్థి రాకేష్ సింగ్ ఠాకూర్‌కి మద్దతుగా రాంబన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ ప్రసంగించారు. పీఓకే ప్రజలు భారత్‌లో వచ్చి చేరాలని, వారిని విదేశీయుల్లా చూసే పాకిస్తాన్‌లా కాకుండా సొంతవారిలా ఆదరిస్తామని చెప్పారు. ఆర్టికల్ 370 గురించి నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి హామీ ఇవ్వడాన్ని ఆయన ప్రస్తావించారు. ఎన్సీ మేనిఫెస్టోలో ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని హామీ ఇచ్చింది. అయితే, ఈ హామీ గురించి మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఎన్సీ,
..మిగతా 2లో

# తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు
### 5 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): రాష్ట్రాన్ని వర్షాలు వదలటంలేదు. ఆదివారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరునుంచి భారీ వర్షాలు కురిశాయి. గ్రేటర్ హైదరాబాద్‌ను మళ్లీ తడిపేశాయి. ఉదయం నుంచి మేఘావృతంగా ఉన్న ఆకాశాం ఒక్కసారిగా కుండపోత వర్షం కుమ్మరించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో రొడ్లు జలమయంగా మారాయి. బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం జగద్గిరిగుట్ట ,జీడిమెట్ల, ముషీరాబాద్, దిల్‌సుఖ్ నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మం జిల్లాలోని కొల్లూరులో 115.2మి.మి వర్షం కురిసింది. మహబూబాదాద్‌లో 114.7, బయ్యారంలో 105జ7, అల్లాడ్‌లో 103, వైరాలో 90.9, గార్లలో 87, నేలకొండూరులో 87, డోర్నకల్‌లో 76 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కుసిరింది.

**రాగల మూడు రోజులు వర్షాలు:**

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో మున్సిపల్ అధికారులు సిద్దం అయ్యారు. ఏవైనా వరద సమస్యలు తలెత్తితే వెంటనే సహాయం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

**తెలంగాణలో భారీ వర్షాలు :**

మరోవైపు సోమవారం కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ, ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల్లో ఇప్పటికే అధికారులు పరిస్థితుల ఆధారంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అల్పపీడనం వాయువ్య పరిసర మధ్య బంగాళాఖాతంలో ప్రస్పుటమైన అల్పపీడన ప్రాంతంగా ఏర్పడినట్లు ఐఎండీ సంచాలకులు తెలిపారు. ఇది ఉత్తర దిశగా కదులుతూ బలపడి
..మిగతా 2లో



హసీనాను ఇండియా నుంచి రప్పించేందుకు
## బంగ్లాదేశ్ చర్యలు
2



## యూపీలో ఘోర ప్రమాదం
### కూలిన బిల్డింగ్.. 8 మంది మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): దేశమంతటా వినా యక చవితి వేడుకల వేళ ఉత్తర ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. యూపీ రాజధాని లక్నో పరిధిలోని ట్రాన్స్ పోర్ట్ నగర్ లో నిర్మాణ దశలో ఉన్న మూడంతస్థుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాదంలో వందలాది మంది భవన శిథిలాల మధ్య ఇరుక్కుపోయారు. 30 మందికి పైగా బయటపడ్డారు. వారిని సురక్షితంగా బయటకు తెచ్చామని అధికారులు చెబుతున్నారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. భవనానికి సంబంధించిన మరమ్మతు పనులు జరుగుతున్నాయి. ఉన్నట్లుండి పిల్లర్లు విరిగిపోయాయి. దీనితో భవనం పెద్ద శబ్దం చేస్తూ కూలిపోయింది. సమాచారం అందుకున్న ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, పోలీసు, రెస్క్యూ బృందాలు అక్కడికి చేరుకున్నారు. వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియవలసి ఉంది. ఈ ఘటనపై సీఎం ఆదిత్యానాథ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సాయం అందించాలని..వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను
..మిగతా 2లో

# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం



విశ్వకర్మ మహోత్సవ పోస్టర్ ను విడుదల చేస్తున్న సంఘం ప్రతినిధులు..



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు శ్రీనివాసాచారి

## పులిగిల్ల శ్రీనివాసచారి

### ఈ నెల 17న శాంతినగర్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం.. విశ్వకర్మలు మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలి

రాజేంద్రనగర్,సెప్టెంబర్ 08 (ప్రభాత ఉదయం) విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కాటేదాన్ శాంతినగర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 వ తేదీన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా శ్రీ విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసచారి తెలిపారు.శుక్రవారం కాటేదాన్ శాంతినగర్ లోని శ్రీ విరాట్ విశ్వకర్మ ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రతినిధులతో కలిసి యజ్ఞ మహోత్సవానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యజ్ఞ మహోత్సవ కమిటీ సభ్యులతో కలిసి పులిగిల్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం అధ్వర్యంలో యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచాని మానవాళికి విశ్వకర్మలు మూలమని అన్ని వృత్తులకు ఆది గురువు విశ్వకర్మ భగవానుడని, జ్యోతి స్వరూపుడైన విశ్వకర్మ భగవానుడు అని కొనియాడారు.యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.విశ్వకర్మ చూపిన భక్తిమార్గంలో ప్రతీ ఒక్కరు నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని,సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని ఆయన తెలిపారు.సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని తెలిపారు.హా ఈ కార్యక్రమంలో జిల్లా ఆలయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ కాసోజు మాధవచారి,పులిగిల్ల జ్ఞానేశ్వర్ చారి,మారోజు నరేంద్రచారి, నారోజు బ్రహ్మచారి, రాంపల్లి రవీంద్రచారి,పులిగిల్ల రమేష్ చారి,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వెంకటస్వామిచారి,పసునూరి చందేశ్వర్,అంతారం కృష్ణ చారి,కాసోజు విశ్వంచారి,ఇరివెంటి వెంకటాచారి,చెన్నోజి రాజు చారి,యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షుడు,సిహెచ్ జగన్మోహన్ చారి,ప్రధాన కార్యదర్శి వైనోజు మహేష్ చారి,కోశాధికారి వడ్ల ఆంజనేయులు చారి,సహాయ కోశాధికారిగా జి.శ్రీధర్ చారి, కార్యనిర్వహణ అధ్యక్షులు సిహెచ్ దిలీప్ చారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉంది: కేసీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి (సెప్టెంబర్ 9) సందర్భంగా వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. ప్రజాపక్షం నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కేసీఆర్ కొనియాడారు. పుట్టుక.. చావుల మధ్య బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అని కీర్తించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను బయలుదేరిన నాడు నిండు మనసుతో కాళోజీ దీవించారని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో కాళోజీ స్ఫూర్తి కొనసాగే దిశగా వారి జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని కేసీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ భాష, సాహిత్యాలలో విశేషంగా కృషి చేసిన వారికి కాళోజీ పురస్కారాన్ని ఏర్పాటు చేసుకొని సాహితీవేత్తలను గౌరవించుకున్నామని అన్నారు. రాష్ట్ర వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టుకున్నామని, వరంగల్లో కాళోజీ కళా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళోజీ కవి, ఆలోచనలు అన్నివేళలా ఆదర్శమని పేర్కొన్నారు.

## నేను గెలిస్తే.. వారందరూ జైలుకే

వాషింగ్టన్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఎన్నికల సమయంలో అవినీతికి పాల్పడే వారిని ఉద్దేశిస్తూ ఈ పోస్టు చేశారు. తాను అధికార పీఠమెక్కాక అవినీతిపరులందరిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వారికి కఠిన శిక్ష అమలు చేస్తుందని పేర్కొన్నారు. "దయచేసి జాగ్రత్త వహించండి. అధ్యక్ష ఎన్నికల్లో నేను గెలిస్తే.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఓటింగ్‌లో అనైతిక చర్యలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు. న్యాయవాదులు, రాజకీయ నాయకులు, దాతలు, అక్రమ ఓటర్లు, అధికారులు అందరికీ అదే వర్తిస్తుంది. పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుంది. ఓటింగ్‌లో అవినీతికి పాల్పడినట్లు తేలితే.. మునుపెన్నడూ చూడని విధంగా చర్యలు ఉంటాయి. దీర్ఘకాల జైలు శిక్షలు ఉంటాయి. తద్వారా న్యాయ దుర్వినియోగం మళ్లీ జరగదు" అని ట్రంప్ హెచ్చరించారు. గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమిని చవి చూశారు. నాడు ఎన్నికల వేళ అవినీతి జరిగిందంటూ ఆయన ఆరోపించారు. కానీ, దాన్ని రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లేకపోవడంతో అవి ఆరోపణలుగా మిగిలిపోయాయి. దీంతో ఓటింగ్ వేళ మరోసారి అవినీతి జరగకుండా ఉండాలనే ఆయన ఈ పోస్టు పెట్టినట్లు తెలుస్తోంది. అవినీతి జరిగితే.. అధికారం చేపట్టగానే వారిపై చర్యలు తీసుకుంటానని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. కాగా.. త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రేసు నుంచి అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకోగా.. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసుకెళుతున్నారు. మరోవైపు ట్రంప్ అధికారం చేజిక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అధ్యక్ష అభ్యర్థులుగా ఖరారైన ట్రంప్, కమలా హారిస్ త్వరలోనే ముఖాముఖిగా ఎదురుపడనున్నారు. ఈ నెలలోనే వీరిద్దరూ తొలి డిబేట్‌లో పాల్గొననున్నారు. ఈ డిబేట్‌పై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## హసీనాని ఇండియా నుంచి రప్పించేందుకు బంగ్లాదేశ్ చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ కోటా ఉద్యమం షేక్ హసీనా ప్రధాని పదవికి ఎసరు తెచ్చింది. రిజర్వేషన్ కోటా హింసాత్మకంగా మారడంతో, ఆ దేశ ఆర్మీ అల్టిమేటం ఇవ్వడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, ఇండియా పారిపోయి రావాల్సి వచ్చింది. ప్రస్తుతం నోబెల్ విన్నర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఇదిలా ఉంటే, షేక్ హసీనాని తమకు అప్పగించాలని పలువురు బంగ్లా నేతలు భారత్‌కి అల్టిమేటం విధిస్తున్నారు. స్థాయి మరిచి భారత్‌ని హెచ్చరించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ఆ దేశంలోని బీఎన్పీ పార్టీ, జమాతే ఇస్లామీ పార్టీ నేతలు హసీనాను అప్పగించాలని కోరుతున్నాయి. రిజర్వేషన్ కోటా అల్లర్లలో జరిగిన మరణాలకు షేక్ హసీనా కారణం అని చెబుతూ ఆమెపై వందలాది కేసులు నమోదయ్యాయి. వీటిలో ఎక్కువగా హత్య కేసులు కూడా ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా సామూహిక హత్యలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఆమెని విచారించేందుకు బంగ్లాదేశ్ షేక్ హసీనాను భారత్ నుంచి రప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆ దేశ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్‌కి కొత్తగా నిమమితులైన చీఫ్ ప్రాసిక్యూటర్ ఆదివారం తెలిపారు. ఆగస్టు 05న ఆమె భారత్ పారిపోయి వచ్చారు. నేరస్తుల అప్పగింత ఒప్పందం కింద ఆమెను తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ చీఫ్ ఎండీ తాజుల్ ఇస్లాం పేర్కొన్నారు.

## గణేష్ ఉత్సవాలను జిల్లా ప్రజలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ బిఎస్ సంతోష్
### కలెక్టరేట్‌లో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించిన కలెక్టర్ సంతోష్ దంపతులు



గద్వాల జిల్లా కలెక్టరేట్లో నెలకొల్పిన గణనాథుడికి పూజలు చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్ దంపతులు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం) గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గద్వాల జిల్లా కలెక్టర్ బిఎస్ సంతోష్ సూచించారు. శనివారం గద్వాల జిల్లా కలెక్టరేట్లో నెలకొల్పిన విగ్నేశ్వరుడి ప్రతిమకు కలెక్టర్ సంతోష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు, ఏవో వీరభద్రప్పలు పాల్గొన్నారు.

## హైడ్రా కేవలం పబ్లిసిటీ స్టంట్

మొదటి పేజీ తరువాయి...

వెలువడుతున్నాయి. ఈ క్రమంలోనే.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా మణికొండలోని అల్కపూర్ టౌన్ షిఫ్ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో తన కుమారుడు కార్తిక్ రెడ్డితో కలిసి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సబితా.. హైడ్రా అనేది ఒక పబ్లిసిటీ స్టంట్ మాత్రమేనని అభివర్ణించారు. మీడియా, సోషల్ మీడియాలో హడావుడి చేయడం తప్పా.. హైడ్రాకు ఏం పని లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర రాజధానిలో మాజీ సీఎం కేసీఆర్ మార్క్ లేకుండా చేసేందుకే.. హైడ్రాను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. 8 నెలలుగా కేసీఆర్ మీద అన్ని రకాలుగా బురదజల్లే కార్యక్రమాలే చేపడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రకరకాలుగా ప్రయత్నిస్తున్నా.. కేసీఆర్ మార్క్ చేరిపి వేయడంలో విఫలమవుతూనే ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలన్ని విఫలమవుతూ వస్తుండటంతో.. కొత్తగా హైడ్రాను రంగంలో దించి సామాన్యులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదిలా ఉంటే.. ఔటర్ రింగు రోడ్డు చుట్టూ 30 వేల ఎకరాల్లో 4 లక్షల అక్రమ నిర్మాణాలు ఉన్నాయని.. అందులో 10 శాతం కూల్చేసినా గొప్ప విషయమేనని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రోజుకు నాలుగు దిక్కుల్లో హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని.. ఆ సంస్థకు ఒక ప్రణాళిక లేదని ఆరోపించారు. ఏ ఒక్క చెరువును సరియైన పద్ధతిలో కాపాడింది లేదని.. ఫలితంగా సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. సామాన్యుల ఉసురు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా తాకుతుందని విమర్శించారు. గత 30 ఏళ్ల క్రితం పైసా పైసా కూడబెట్టుకొని నిర్మాణాలు చేసుకుంటే.. ఈరోజు వచ్చి ఆ నిర్మాణాలన్నింటినీ అక్రమం అంటూ కూల్చివేస్తుంటే గుండెపోటు వచ్చి చనిపోతారని వివరించారు. అలా జరిగితే ఈ పాపం ఎవరిదో వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. హైడ్రా అంటేనే ఒక డ్రామా అని.. ఆ డ్రామా గుట్టును త్వరలోనే రట్టు చేస్తామని సబితా ఇంద్రా రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## ఎవరుపడితే వారు జర్నలిస్ట్ అవతారం

మొదటి పేజీ తరువాయి...

చేశారు.సమాజంలో జర్నలిస్ట్‌ల సమస్యలను దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడే గుర్తించారని తెలిపారు. 11 వందలమంది జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం సంతోషమని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కొంతమంది బాధ్యతగా వ్యవహరించడం లేదని అన్నారు. రాష్ట్ర విభజన లాంటి అంశాన్నే కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు తమ ప్రభుత్వంలో త్వరగా పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థలాల స్వాధీన పత్రం అందచేస్తున్నామని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న దాని పరిష్కారానికి మాత్రమే తాము పని చేస్తామని తేల్చిచెప్పారు. వృత్తి పరమైన గౌరవాన్ని జర్నలిస్టులు పెంచుకోవాలని సూచించారు. ఇప్పటి రాజకీయాలపై సరైన అభిప్రాయం ప్రజల్లో లేదని అన్నారు. రాజకీయాలు, రాజకీయ నాయకులు అన్న ప్రజల్లో చిన్నచూపు ఉందని తెలిపారు. కేవలం కుటుంబ సభ్యుల కోసం పని చేస్తారనే అపవాదు ప్రజల్లో ఉందని విమర్శించారు. గతంలో అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడు లోపలికి వెళ్లే అవకాశం లేదని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి కార్యాలయంలోకి వెళ్లే అంశం దేవుడెరుగు అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సిద్ధాంత పరమైన అంశాల కోసం మాత్రమే అప్పట్లో రాజకీయ పార్టీలు, పత్రికలు పెట్టుకున్నాయని గుర్తుచేశారు. దీనికి నిదర్శనం కమ్యూనిస్టు పార్టీలని తెలిపారు. గత ప్రభుత్వంలో సెక్రటేరియట్‌కు ప్రజా ప్రతినిధులు కూడా వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. ఈరోజు జర్నలిస్ట్‌లు సైతం సచివాలయంలోకి వెళ్లవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొంతమంది జర్నలిస్ట్‌లు సెక్రటేరియట్‌లో అనవసర రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఆరోపణలు చేశారు. అలాంటి జర్నలిస్ట్‌లకు విలువ లేదని స్పష్టం చేశారు. ఎవరిని చూసిన తాము యూట్యూబ్ జర్నలిస్టులమని అంటున్నారని... కొందరు ఇంకేదో జర్నలిస్టులమని చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇలాంటి వారిని కట్టడి చేయాల్సింది మీరేనని అన్నారు. అసలుసిసలు జర్నలిస్టులు ఎవరన్నది మీరే తేల్చండి అని అన్నారు.

## యూపీలో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

కోరారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అన్నారు. ప్రమాదానికి జరిగిన కారణాలు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని..ఎంతటి వారినైనా వదిలేది లేదని..ఎటువంటి రాజకీయ ఒత్తిళ్ల ఉండవని. పోలీసు అధికారులకు పూర్తి స్వేచ్ఛ నిచ్చామని అన్నారు. శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

## పీఓకే ప్రజలు భారత్‌లో చేరాలి

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. బీజేపీ ఉన్నంత కాలం జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370ని తీసుకురావడం అసాధ్యమని చెప్పారు. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత, 2014 ఎన్నికల తర్వాత తొలిసారిగా ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. బీజేపీ, పీడీపీలు ఒంటరిగా పోటీ చేస్తుండగా, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)-కాంగ్రెస్‌లు కలిసి కూటమిగా పోటీలో నిలిచాయి. ఆర్టికల్ 370, 35-ఏ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన మార్పుని రాజ్‌నాథ్ స్వాగతించారు. గతంలో ఇక్కడి యువకులు పిస్టల్స్, రివాల్వర్లను కలిగి ఉండేవారని, ఇప్పుడు వారి చేతుల్లో ల్యాప్‌టాప్, కంప్యూటర్లు ఉన్నాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 2014 తర్వాత, ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారిగా ఎన్నికలు జరగబోతున్నాయి. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి 3 దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశ సెప్టెంబర్ 18న, రెండో దశ సెప్టెంబర్ 25, మూడో దశ అక్టోబర్ 01న జరుగుతాయి. అక్టోబర్ 08న కౌంటింగ్ జరగనుంది.

## నివాసం ఉంటున్న గృహాలను కూల్చం

మొదటి పేజీ తరువాయి...

చేశారు. ఏదేమైనప్పటికీ, ఏదైనా సరస్సు ఎఫ్టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉన్న ఇల్లు/ఫ్లాట్/భూమిని కొనుగోలు చేయవద్దని నగరవాసులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ విజ్ఞప్తి చేశారు. అటువంటి ఆస్తుల కొనుగోలుదారులకు ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లకు సంబంధించి ఏదైనా సందేహం ఉంటే సరస్సుల వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని లేదంటే అధికారులను సంప్రదించి పూర్తి క్లారిటీ వచ్చాకే కొనుగోలు చేయాలని రంగనాథ్ సూచించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇచ్చిన ప్రకటనతో.. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి సంబంధించిన ఇల్లు సురక్షితమేనంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అయితే.. తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్టీఎల్ పరిధిలో ఉందని.. హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. తన నివాసం బఫర్ జోన్‌లో ఉందని తనకు తెలియదని.. ఆ నివాసాన్ని తాను 2017లోనే కొనుగోలు చేశానని.. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చేయటానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. కాగా.. ఇప్పుడు రంగనాథ్ ఇచ్చిన స్టేట్ మెంట్‌తో.. తిరుపతి రెడ్డి ఇల్లు సేఫేనా అన్న చర్చ తెరపైకి వచ్చింది.

## తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరంలోని వాయువ్య బంగాళాఖాతం వద్ద నేడు వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. తరువాత ఇది పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ వచ్చే 3 రోజుల్లో గంగేటిక్ పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, ఝార[illegible]ండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.మరోవైపు రుతుపవన ద్రోణి ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో జోరువాన పడుతోంది. శ్రీకాకుళం జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా వాన కురుస్తోంది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. నాగావళి, వంశధార నదులు పొంగే ప్రమాదం ఉండటంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## ఆహ్లాద వాతావరణానికి పార్కులు దోహదం: మాజీమంత్రి సబితా రెడ్డి

### పార్కుకు వచ్చే సందర్శకులకు ఇబ్బంది లేకుండా చూడాలి: పి.సబితా ఇంద్రారెడ్డి



పార్కులు పరిశీలిస్తున్న మాజీ మంత్రి సబితా రెడ్డి



స్థానికులతో మాట్లాడుతున్న సబితా రెడ్డి

మహేశ్వరం,సెప్టెంబర్08(ప్రభాత ఉదయం) సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జల్‌పల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో గతంలో రూ.59 లక్షలతో అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను అభివృద్ధి చేశామన్నారు.కాంక్రీట్ జంగల్‌గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో పార్కుల ఆవశ్యకత ఎంతో ఉందని ఆమె తెలిపారు.నిత్యం పని ఒత్తిడిలో ఉండే ప్రజలు పార్కులను సందర్శిస్తే అక్కడి ఆహ్లాద వాతావరణానికి ఒత్తిళ్లు దూరమై మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.తాను మంత్రిగా దూరదృష్టితో పార్కులో క్రీడా పరికరాలను,వాకింగ్ ట్రాక్‌లాంటి వాటిని ఏర్పాటు చేశానని గుర్తుచేశారు. పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నలు, పెద్దలు సేద దీరటానికి ఎంతో ఉపయోగపడతుందని పేర్కొన్నారు.పార్క్‌లో రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్తులో మరింతగా పార్కును విస్తరించటానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.ఇప్పటికే నియోజకవర్గంలో అర్బన్ పార్కులను తీర్చిదిద్దినట్లు తెలిపారు.గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో జల్‌పల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు చేస్తే వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్ వంటివి సరైన మెయింటెనెన్స్ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.అధికారులు తప్పకుండా ఎప్పటికప్పుడు దీన్ని మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే పార్క్‌కు వస్తున్న సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అక్కడున్న వాకింగ్ ట్రాక్ ఒక కిలోమీటర్ పొడువున కాలినడ కన నడుస్తూ వాకింగ్ ట్రాక్ పై నడిచే వాళ్లని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి,చైర్మన్ అబ్దుల్లా సాధి,నాయకులు యూసుఫ్ పటేల్,కౌన్సిలర్ శంషోద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో కన్నుల పండువగా వినాయక నవరాత్రి పూజలు



గణనాదున్ని దర్శించుకున్న రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఈ శ్రీకాంత్



గణనాదున్ని దర్శించుకున్న నవ జ్యోతి యూత్ క్లబ్ సభ్యులు





హైదర్ గూడ నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాదున్ని దర్శించుకుంటున్న భక్తులు



బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీలో కొలువుదీరిన గణపయ్య ను దర్శించుకుంటున్న భక్తులు



హైదర్ గూడ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్‌లో ప్రతిష్ఠించిన గణనాదున్ని దర్శించుకుంటున్న ఎం బాలసుబ్రమణ్యం తదితరులు

బుద్వేల్, సెప్టెంబర్8(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయకులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

**నవజ్యోతి యూత్ క్లబ్ లో....**

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడు ఈ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవ జ్యోతి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్ ల సహకారంతో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. భజన, కీర్తనలతో వినాయకునికి పూజలు చేస్తున్నారు.



విజయ పాల్ రెడ్డి చేత కేక్ కట్ చేయించిన స్నేహితులు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు విజయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

రాజేంద్ర నగర్, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి కి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు పోరెడ్డి విజయ్ పాల్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ పాల్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

మేడ్చల్, సెప్టెంబర్8(ప్రభాత ఉదయం) సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి కాంగ్రెసులో చేరుతున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో శామీర్ పెట్ కు చెందిన 150 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెసు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ పట్నం సునీతా మహేంధర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, తుంకుంట మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నాయకులు రవి ముదిరాజ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సానెం శ్రీనివాస్ గౌడ్

## టీపీసీసీ అధ్యక్షునికి సన్మానం

బుద్వేల్, సెప్టెంబర్8(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మైలార్ దేవ్ పల్లి కి చెందిన సానెం శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఉదయం టీ పీసీసీ అధ్యక్షునిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను నార్సింగ్ లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన వారికి అవకాశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అందుకు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి పార్టీ కోసం కష్ట సమయంలో అండగా నిలిచిన వారిని గుర్తించి వారికి తగిన విధంగా అవకాశాలు కల్పిస్తామని తెలిపారని శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.




అత్తాపూర్ పోచమ్మ దేవాలయం ఆవరణలో కొలువు దీరిన బడా గణేష్

## వినాయక చవితి సంధర్భంగా రక్త దానం

బుద్వేల్, సెప్టెంబర్8(ప్రభాత ఉదయం): గణేష్ చతుర్థి సందర్భంగా అత్తాపూర్ పోచమ్మ దేవాలయం ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుని మండపం లో శనివారం రక్తదానం నిర్వహించారు. రక్తదానం ప్రాణదానంతో సమానంగా భావించి "న్యూ స్టార్స్ భక్త సమాజ్" కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి రక్తం దానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. 100 మందికి పైగా ఈ రక్తదాన కార్యక్రమ లో పాల్గొని రక్త దానం చేశారు. బాలానగర్ కు చెందిన బీబీఆర్ బ్లడ్ బ్యాంకు డాకర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్తాపూర్ లోని గణేష్ నవరాత్రులు జరుపుకుంటే ముందుగా గుర్తుకు వచ్చేది అత్తాపూర్ పోచమ్మ గుడి వద్ద ఉన్న న్యూ స్టార్స్ భక్త సమాజ్ గణేష్. ఈ ఏడాది 28 ఏళ్ళ వసంతాల సందర్భంగా.. ఈ ఏడాది 20 అడుగుల ఎత్తులో బడా గణేష్ కొలువుదీరాడు. అలాగే ఈసారి అత్తాపూర్ లో గణేష్ దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారి కోసం ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. గణేష్ కమిటీ సభ్యులు పూజలు ఘనంగా నిర్వహించారు. మహా గణపతి పూజకు కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు. పది రోజుల పాటు మహా గణపతి భక్తుల పూజలు అందుకున్న మీదట ఈ నెల 17 వ తేదీన ఘనంగా నిమజ్జన వేడుక జరుగనుంది. వాటి కోసం ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతిరోజు చెక్కభజనలు, కీర్తనలు, మేళ తాళాలతో అంగరంగ వైభవంగా లడ్డు వేలం పాట, అన్నదానం, పిల్లలకు కల్చరల్ ప్రోగ్రామ్స్, మరెన్నో కార్యక్రమాలను జరుపుకుంటారు.



రక్త దానం చేస్తున్న యువకులు



తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానిస్తున్న రాజీవ్ రెడ్డి

## నూతన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ సౌత్ ఇండియన్ కమ్యూనికేషన్స్ చైర్మన్ ఎం రాజీవ్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఏఐసీసీ సౌత్ ఇండియన్ కమ్యూనికేషన్స్ చైర్మన్ ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం రాజీవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



బాలాపూర్ విఘ్నేశ్వరుని దర్శించుకున్న సిజిఎం ఆనంద్, ఎస్ ఈ శ్రీరామ్ రామ్మోహన్

## గణేష్ మండపాల వద్ద విద్యుత్ అవాంతరాలు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు

**ఆర్ ఆర్ జోన్ సిజిఎం ఆనంద్**

**బాలాపూర్ గణేశుని దర్శించుకున్న విద్యుత్ శాఖ అధికారులు**

బాలాపూర్, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం) నగరంలో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ విఘ్నేశ్వరుడిని విద్యుత్ శాఖ అధికారులు దర్శించుకున్నారు. నగరంలో అత్యంత ప్రాచుర్యం కలిగిన బాలాపూర్ గణేశుడు వద్ద విద్యుత్ సమస్యలు తలెత్తకుండా టీజీఎస్పీడీసీఎల్ ఆర్ ఆర్ జోన్ సిజిఎం ఆనంద్, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ శ్రీ రామ్మోహన్, కందుకూరు డివిజన్ డి ఈ రాజా రామ్ రెడ్డి లు అధికారులు, సిబ్బంది బృందం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిజిఎం ఆనంద్ మాట్లాడుతూ... ప్రభుత్వం గణేష్ ఉత్సవాలలో ఎలాంటి విద్యుత్ అవాంతరాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తమ ప్రాంతాలలో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే సంబంధిత అధికారు దృష్టికి తీసుకురావాలని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.




మండపం వద్ద విద్యుత్తు శాఖ అధికారులు



దుర్గానగర్ యూ టర్న్ వద్ద నిలచిన వరద నీటిని డ్రైయిన్ లోకి వెళ్ళేటట్లు చేస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల సేవలు బేష్



రోడ్డు పై నిలచిన వరద నీరు

బుద్వేల్, సెప్టెంబర్8(ప్రభాత ఉదయం): కాటేదాన్ నుంచి మైలార్ దేవ్ పల్లి, ఆరాంఘర్ చౌరస్తాల వైపు వెళ్లే మార్గంలో దుర్గానగర్ చౌరస్తా వద్ద ఉన్న యూటర్న్ ప్రాంతంలో ఆదివారం కురిసిన వర్షానికి వరద నీరు రోడ్డుపై చెరువులా మారింది. యూ టర్న్ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ కాలువ లో చెత్త నిండడంతో వరద నీరు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. రోడ్డుపై వరద నీటి తో చేరువుగా మారడంతో అక్కడ విధుల్లో ఉన్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ఐ రాజేందర్ , కానిస్టేబుళ్ళు రాజేందర్, శ్రీనివాస్ , చిరంజీవి స్పందించి యూటర్న్ వద్ద ఉన్న డ్రైయిన్ లోకి వరదనీరు పంపించేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. డేనేజీలో నిండి ఉన్న చెత్త చెదారాను చేతులు పెట్టి మరీ తొలగించారు. వర్షంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ పడ్డ కష్టం చూస్తుంటే ప్రతి ఒక్కరు వారిని అభినందనలతో ముంచెత్తారు. వర్షం పడుతున్నప్పుడు మాకెందుకులే అది జీహెచ్ఎంసీ సిబ్బంది చూసుకుంటారు అని ఏ దుకాణంలోకి వెళ్లి తల దాచుకునే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా సమస్య పెద్దదిగా కాకముందే రోడ్డుపైకి వచ్చి ఆ సమస్యను పరిష్కరించడంలో చూపిన సహకారానికి ప్రతి ఒక్కరు వారిని అభినందించారు.

**సేవా కార్యక్రమాల్లో ముందున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు :**

రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు. రోడ్ల పైన గుంతలు పడినా, రోడ్డు వాహనదారులకు వెళ్లడానికి బాగా లేకున్నా వెంటనే అక్కడికి చేరుకొని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు . గుంతలు పడ్డ ప్రాంతంలో సిమెంట్ వేసి పూడ్చడం, రోడ్డును వాహనాలు వినడానికి అనుకూలంగా చేయడం లాంటి పనులు చేస్తూ పలువురి మన్ననలను పొందుతున్నారు.

## పత్తికుంట చెరువులో నిమజ్జనాలు ప్రారంభం

**మొదటి రోజు నుంచే భక్తుల సందడి**

బుద్వేల్, సెప్టెంబర్8(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ సమీపంలో ఉన్న పత్తి కుంట చెరువులో శనివారం నుంచే వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తమ నివాసాలలో ఉదయం వినాయకులను ప్రతిష్టించి సాయంత్రం కొందరు పత్తి కుంటలో భక్తులు నిమజ్జనం చేశారు. పత్తికుంట మంచి నీటి చెరువు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో నిమజ్జనాలకు తమ వినాయకులను తీసుకొని వస్తున్నారు.



పత్తి కుంటలో నిమజ్జనాలు చేస్తున్న భక్తులు



పత్తి కుంట చెరువు

# సంస్కరణలకు ఆజ్యం పోసిన మహా గురువు శ్రీ నారాయణ గురుదేవ్: ఎమ్మెల్యే డాక్టర్ మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం) పూర్వం కులమతాల పట్టింపులు ఎక్కువగా ఉన్న సయంలోనే, ఒక మతం ఒక దేవుడు అనే నినాదంతో అందరినీ ఏకతాటి పై నడిపించి, దళితులకు ఆలయ ప్రవేశం కోసం కృషి చేసి, ఎన్నో సంస్కరణలకు ఆజ్యం పోసిన మహా గురువు శ్రీ నారాయణ గురుదేవ్ అని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. ఆదివారం శ్రీ నారాయణ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ విద్యా భవన్‌లో కేరళ వాసులు పవిత్రంగా భావించే శ్రీ నారాయణ గురుదేవ్ 178వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ నారయణ గురుదేవ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం మలయాళీ సోదర సోదరీమణులను కలుసుకోవడం, వారి సంప్రదాయాలు తెలుసుకోవడం సంతోషంగా ఉన్నదని అన్నారు, అదే విధంగా నాయరాయణ గురువు గురించి మాట్లాడుతూ... నారాయణ గురు వు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జగతి రాజు,సువర్ణ అనిల్ కిషోర్ విజయశాంతి కుమార్,పులిక్కలేదత్, రాఘవ చర్యులు పాల్గొన్నారు.






శివనగర్ హరిహర తేజ నివాస అపార్ట్మెంట్లో నెలకొల్పిన గణనాథుడు చేస్తున్న అపార్ట్మెంట్ వాసులు





మధుబన్ కాలనీలో నెలకొల్పిన గణేశుడికి పూజలు చేస్తున్న కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు



పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పిసిసి అధ్యక్షులుగా మహేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృధ్వి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన రథసారథి పిసిసి అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృధ్వి హార్దిక శుభాకాంక్షలు తెలిపి, గజమాలతో సత్కారం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహేష్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన ఆయనకు అధిష్టానం గుర్తింపునిచ్చిందని, పార్టీ కోసం అధికారంలోకి రావడానికి మహేష్ గౌడ్ ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మహేష్ గౌడ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు చౌదరి , చంద్రయ్య, ఫిలిప్స్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, విక్రమ్ గౌడ్ లు పాల్గొన్నారు.



డీజే యజమానులకు సూచనలు చేస్తున్న సిఐ రాంబాబు

## డీజేలకు అనుమతి లేదు: కొత్తకోట సీఐ రాంబాబు

కొత్త కోట ,సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం) వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల దగ్గర నిమజ్జనం రోజున డీజే లకు అనుమతి లేదని కొత్తకోట సిఐ రాంబాబు అన్నారు. ఆదివారం కొత్తకోట పోలీస్ స్టేషన్ లో డీజే ఓనర్లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ... హైకోర్టు ఉత్తర్వులు మేరకు కొత్తకోట పట్టణ, మండల పరిసర ప్రాంతాలలో వినాయక మండపాల దగ్గర నిమజ్జనం రోజున డీజేల కు అనుమతి లేదని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి నా యెడల అట్టి వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్సై మంజునాథ రెడ్డి డీజే ఓనర్లు పాల్గొన్నారు.



## వినాయకుడి పూజలో పాల్గొన్న శేఖర యాదవ్


శంషాబాద్,సెప్టెంబర్ 8( ప్రభాత ఉదయం) నర్ఖూడ గ్రామంలోని వినాయక కాలనీ లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం వద్ద శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఆదివారం కాలనీవాసులతో కలిసి ఘననాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు , వినాయకుడి దీవెనలతో అకాల వర్షాల ముప్పు తప్పి ప్రకృతి ప్రశాంతంగా ఉండాలి. వినాయక చవితి వేడుకలు ఆ లంబోధరుడి ఆశీస్సులతో ప్రజలంతా సకల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని. అకాల వర్షాలు తగ్గి ప్రకృతి ప్రశాంతంగా ఉండాలని భగవంతుని కోరినట్లు శేఖర్ యాదవ్ తెలిపారు.




## వ్యవసాయ, అనుబంధ రంగాల విద్యార్థులకు మేలైన ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఆరో డీన్ కమిటీ సిఫార్సులు

### భారత వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ సి అగ్రవాల్

హైదరాబాద్, సెప్టెంబరు 8(ప్రభాత ఉదయం) వ్యవసాయ, అనుబంధ రంగాల్లో విద్య అభ్యసించిన విద్యార్థులు, శిక్షణ పొందిన యువతకు మేలైన ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఆరో డీన్ కమిటీ సిఫార్సులు ఉన్నాయని, వ్యవసాయ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, స్టార్టప్ వాతావరణం కల్పించేందుకు అనుగుణంగా విద్యలో మార్పులు చేసినట్టు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ సి అగ్రవాల్ అన్నారు. హైదరాబాదులోని కన్హా శాంతి వనంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6,7 తేదీలలో రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన భారతీయ వ్యవసాయ వైస్ ఛాన్సర్ ల జాతీయ సదస్సుకు ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు నైపుణ్యత ఇంతగా పెంచుకుంటే ఉపాధి అవకాశాలు అంతగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు భవిష్యత్తులో వ్యవసాయ విద్య అభ్యసించిన వ్యవసాయ ఆధారిత ఉద్యోగాలు పుష్కలంగా ఉంటాయని, వ్యవసాయ విద్యార్థులకు మేలైన ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ట్విన్ డిగ్రీలు, డ్యూయల్ డిగ్రీలు, జాయింట్ డిగ్రీలపై రూపొందించిన మార్గదర్శకాలపై చర్చించారు. ఈ డిగ్రీలు ఇచ్చేందుకు విదేశీలలో నాణ్యమైన విద్యను అందించే విశ్వవిద్యాలయాలు, సంస్థలు స్వదేశీ విద్యాలయాలతో ఒప్పందం చేసుకోవాలని విశ్వవిద్యాలయాలను కోరారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ తో మేలైన పరిశోధన జరుగుతాయని, సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అలాగే, 2020 జాతీయ విద్యా విధానం సిఫార్సులను వ్యవసాయ విద్యలో చేరుస్తామని డాక్టర్ ఆర్ సి అగర్వాల్ పేర్కొన్న అన్నారు. మెడిటేషన్ తో చదువులలో గ్రాహ్యత బాగా పెరిగి విద్యార్థులు బాగా రాణిస్తారని హార్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్, శ్రీ రామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజి అన్నారు. రెండవ రోజు సదస్సులో సర్టిఫికెట్ కోర్సులు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ ప్రోగ్రాం పై మార్గదర్శకాలు, జాతీయ విద్యా విధానం, డ్యూయల్ డిగ్రీస్, జాయింట్ డిగ్రీస్ పైన చర్చించిన అంశాలను క్రోడీకరించారు. మెడిటేషన్ పై విద్యార్థులకు సాధ్యమైనంత తరచుగా శిక్షణ ఇస్తున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శ్రీమతి బి. నీరజా ప్రభాకర్ పేర్కొన్నారు. భారతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పర్విందర్ కౌశల్ సైతం మాట్లాడారు. ఈ జాతీయ సదస్సులో 50 మందికి పైగా వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సర్లు, వర్సిటీ అధికారులు, ప్రొఫెసర్లు, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నిపుణులు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ పాల్గొన్నారు.



## కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ గురు రాఘవేంద్ర కాలనీలో గణేష్ ఉత్సవాలు

కొత్తకోట,సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం) మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ గురు రాఘవేంద్ర కాలనీవాసులు గణేష్ కమిటీ వివాహకులు శ్రీ గణేష్ మహారాజుకు సాయంకాలము 5:30 టు 9:30 వరకు పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు సేకరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు ప్రజాప్రతినిధులు మహిళలు యువకులు చిరంజీవులు పాల్గొన్నారు.



## కొత్తకోట 11వ వార్డులో గణనాథుడికి పూజలు

కొత్త కోట, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ.. 11 వ వార్డు శాంతినగర్ కాలనీలో నెలకొల్పిన బొజ్జ గణపయ్యకు స్థానిక భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రయ్య రాజారాం యాదవ్. కొమ్ము సురేష్. కిరణ్ కుమార్. నరసింహారెడ్డి. అంజన్ యాదవ్. హనుమంత్ యాదవ్. రమేష్ సాగర్. వెంకటేష్ యాదవ్, నందిమల్ల రాజు పెంటయ్య, రాజు, మెడికల్ రవి, శేషు, బాలరాజ్ అన్న,.. తదితరులు పాల్గొన్నారు.



## లంబోదారుడి సేవలో చంద్రారెడ్డి

శంషాబాద్, సెప్టెంబర్ 8( ప్రభాత ఉదయం) ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శంషాబాద్ మండల సీనియర్ నాయకుడు కోడిగంటి చంద్రారెడ్డి వినాయకుడి పూజలు నిర్వహించారు. శనివారం చిన్న గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి విగ్రహం వద్ద కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆదిదేవుడు వినాయకుడి ఆశీస్సులతో శంషాబాద్ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ స్వామి వారి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శంషాబాద్ ప్రాంతం దినదినాభివృద్ధి చెంది ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో పురోగతి సాధించాలని కోరుతున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమంలో కోడి గంటి యశోద చంద్ర రెడ్డి. ప్రశాంత్ రెడ్డి. హర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో వాడవాడలా పూజలందుకుంటున్న గణనాథుడు



గద్వాల టౌన్ లో కొలువుదీరిన గణనాథులకు పూజలు చేసిన కౌన్సిలర్లు



రెవెన్యూ కాలనీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు



గ్రీన్ గ్రాస్‌తో మట్టి వినాయకుడు రూపొందించిన ఎర్రవల్లి చౌరస్తాలో సరస్వతి స్కూల్ విద్యార్థులు



బీఎస్‌కే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న జెడ్పీ మాజీచైర్ పర్సన్ సరిత



ఎస్ వి ఎం కళాశాల వద్ద నెలకొల్పిన విఘ్నేశ్వరుడు పూజల్లో విద్యాసంస్థల అధినేత నారాయణ గౌడ్



గణనాథుడికి పూజలు చేస్తున్న గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహ న్ రెడ్డి



కాలనీలో నెలకొల్పిన గణేశుడు వద్ద సీనియర్ జర్నలిస్ట్ చుక్క సుదర్శన్ రెడ్డి



ప్రభుత్వ పాఠశాలలో గణనాథులకు చిన్నారుల పూజలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం)గద్వాల నియోజకవర్గంలో వాడవాడలా ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో గణనాథులు పూజలందుకుంటున్నారు. రెండో రోజు ఆదివారం గణేష్ మండపాలలో ప్రతిష్టించిన గణనాథులకు ప్రతినిత్యం మండప నిర్వాహకులు, స్థానిక ప్రజలు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పట్టణాలలో, గ్రామాలలో, వాడవాడలా ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుడు విభిన్న రూపాల్లో కొలువుదీరి పూజలందుకున్నాడు. మిరుమిట్లు గొలిపే విద్యుద్దీప కాంతులు, భారీ సెట్టింగులతో మండపాలు, విభిన్న రూపాలలో గణపతులు భక్తుల విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పలు మండపాలలో ప్రతిష్టించిన గణనాథులను ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నాయకులు, మాజీ ప్రజాపతినిధులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరున్ని భక్తిశ్రద్ధలతో పూజిస్తే పాపాలు తొలగిపోతాయని వారు అన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ప్రజలంతా వినాయకుని కృపతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.